13న మన వద్దకు వస్తున్న సీఎం కేసీఆర్‌ను

ఆశీర్వదిద్దాం.. అందరూ రండి

ములకలపల్లి: మాట్లాడుతున్న ఉప్పల వెంకటరమణ

దమ్మపేట: సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ నామా, ఎమ్మెల్యే మెచ్చా

అన్నపురెడ్డిపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

అశ్వారావుపేట రూరల్: పండువారిగూడెంలో ప్రచారం

ములకలపల్లి, నవంబర్ 7: ''ప్రాణాలొడ్డి తెలంగాణను తీసుకొచ్చిన ఉద్యమ నేత, మన సీఎం కేసీఆర్.. ఈ నెల 13న మన వద్దకు (దమ్మపేటకు) వస్తున్నారు. తెలంగాణ దశను తిప్పి.. దిశను నిర్దేశించి, మహత్తరంగా రూపుదిద్దిన ఆ మహానేతను ఆశీర్వదిద్దాం.. రండి'' అని, ములకలపల్లి సమావేశ వేదికగా ప్రజలను బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ కోరారు. ఆయన మంగళవారం ములకలపల్లిలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. సభకు మండలం నుంచి 5,500 మందిని తరలించాలన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు-నాయకులు రావు జోగేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, రాజేష్, సుశీల, భవాని, తుర్రం శ్రీను, పుష్పాల చందర్ రావు, కొండవీటి రాజారావు, బండి కొమరయ్య, తాండ్ర కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్లను పరిశీలించిన నామా, మెచ్చా

దమ్మపేట, నవంబర్ 7: ఈ నెల 13న దమ్మపేటలోని మల్లారం రైతు వేదిక సమీపంలో 'సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ' జరగనుంది. ఈ సభ ఏర్పాట్లను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు కలిసి మంగళవారం పరిశీలించారు. ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, ప్రజాప్రతినిధులు-నాయకులు రావు జోగేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, దొడ్డా రమేష్, దారా యుగంధర్, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 7: మండలంలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి ప్రసాద్, గుడిమెట్ల రాంబాబు, బలగాని వెంకన్న మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు, నాయకులు జంగాల ఉమామహేశ్వరరావు, చెన్నారావు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రచారం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 7: బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలో ప్రచారం ఉధృతం గా సాగుతున్నది. మెచ్చా గెలుపు కోరుతూ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు మంగళవారం స్థానిక బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నపురెడ్డిపల్లి, భీమునిగూడెం గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు-నాయకులు సున్నం లలిత, జంగాల ఉమామహేశ్వరరావు, చల్లా రాంబాబు, పుల్లారావు, వీరభద్రం, ఏసుబాబు, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 7: మండలంలోని మల్లాయిగూడెం, కొత్తమామిళ్లవారిగూడెం పంచాయతీల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారం రాజశేఖర్, సున్నం కృష్ణ, శివకాంత్, బోడపాటి సత్యనారాయణ, తాండ్ర యుగంధర్, వన్నం బాబురావు, శింగలదేవి చిన సత్యనారాయణ, ఉప్పల రత్నాకర్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 7: పట్టణంలోని చింతల బజార్, చిన్నంశెట్టి బజార్‌లో మంగళవారం పార్టీ ప్రజాప్రతినిధులు-నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యూఎస్ ప్రకాష్, జూపల్లి రమణారావు, కాసాని చంద్రశేఖర్, తాడేపల్లి రవి, చిన్నంశెట్టి రాంబాబు, సోమాని రాజారమేష్, దగ్గుమిల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట, నవంబర్ 7: దమ్మపేటలోబీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీను, బెక్కం వెంకటేశ్వరరావు, పానుగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: పార్టీలో చేరిన వారితో మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేట రూరల్: కొత్తమామిళ్లవారిగూడెంలో ప్రచారం

అశ్వారావుపేట టౌన్: ప్రచారం చేస్తున్న నాయకులు

దమ్మపేట: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందులో ఏడు నామినేషన్లు దాఖలు

ఇల్లెందు, నవంబర్ 7: ఇల్లెందు నియోజకవర్గంలో మంగళవారం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి జే కాశయ్య తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ తరపున నామినేషన్ పత్రాలను ఏఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జే కాశయ్యకు అందజేశారు. వీరితో పాటు రవీందర్ నాయక్ (బీజేపీ), కోరం కనకయ్య(కాంగ్రెస్), లకావత్ ప్రసాద్ (విద్యార్థి రాజకీయ పార్టీ), ఏ నామోదర్‌నాయక్ (స్వతంత్ర), ఏ నామోదర్‌నాయక్(కాంగ్రెస్), డాక్టర్ జీ రవి(కాంగ్రెస్)లు తమ నామినేషన్లు సమర్పించారు. ఇల్లెందు నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 12 నామినేషన్‌లు దాఖలు కాగా కోరం కనకయ్య, నామోదర్‌నాయక్‌లు రెండు సెట్లు వేశారు. ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, బానోత్ వీరభద్రం, మాధవి ఉన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న బానోత్ హరిసింగ్ నాయక్

108లో మహిళ ప్రసవం

టేకులపల్లి, నవంబర్ 7: మారుమూల ప్రాంతమైన దారపాడు గ్రామానికి చెందిన గర్భిణీ 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో నొప్పులు ఎక్కువ రావటంతో సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. మంగళవారం మండలంలోని కొప్పురాయి గ్రామ పంచాయతీ దారపాడు గ్రామానికి చెందిన పూన్నెం శైలజ ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది దారపాడు వెళ్లి గర్భిణీని తీసుకొని సులానగర్ పీహెచ్‌సీకి వెళ్లారు. కానీ కడుపులో బిడ్డ పేగు మెడలో వేసుకోవడంతో వైద్య సిబ్బంది సూచనల మేరకు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో కొత్తగూడెం సమీపాన నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది అశోక్ ఫోన్ ద్వారా డాక్టర్ల సూచనల మేరకు సుఖ ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. వారిని రామవరం మాతశిశు సంక్షేమ ఆస్పత్రికి తరలించారు. 108 సిబ్బంది అశోక్, రామారావును గర్భిణీ భర్త సురేశ్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లి, బిడ్డతో 108 సిబ్బంది

అమరుల బాటలో పయనిద్దాం

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాంబ

టేకులపల్లి, నవంబర్ 7: అమరుల ఆశయ బాటలో పయనిద్దామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఏ సాంబ అన్నారు. మంగళవారం టేకులపల్లిలో విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కోశాధికారి జే గణేశ్ అధ్యక్షతన జరిగిన సభలో సాంబ మాట్లాడారు. విద్య లక్ష్యంగా సమసమాజ స్థాపనకై తమ వంతు కృషిగా పోరాటాలను నిర్వహించిన జార్జిరెడ్డి, జంపాల ప్రసాద్‌తో పాటు వారి స్ఫూర్తితో ఎంతో మంది విద్యార్థులు ఉద్యమంలో పాల్గొని అమరులయ్యారన్నారు. కార్యక్రమంలో నాయకులు నవ్య, కావ్య, పండు, నవీన్ పాల్గొన్నారు.